2. **సంఖ్యా భావన పై మరింత అవగాహన కోసం మీ పాఠ్యపుస్తకంలో పేజి నెంబర్ 2 లో ఇచ్చిన రాఘవేంద్ర హోల్ సేల్ షాప్ కృత్యము చూడండి .**



పై బొమ్మ ఆధారంగా ఇచ్చిన ప్రశ్నల యొక్క సమాధానాలు ఎలా రాయాలో తెలుసుకుందాం.

అ. షాప్ లో ఎన్ని కిలో గ్రాముల మొక్కజొన్న ఉంది?

మొక్కజొన్న బస్తాలు 6 ఉన్నాయి.

కావున 6 X 100 కి. గ్రా = 600 కి.గ్రా.

ఆ. షాప్ లో ఎన్ని కిలో గ్రాముల పంచదార ఉంది?

పంచదార బస్తాలు ఎనిమిది ఉన్నాయి.

కావున 8 X100 కి. గ్రా. = 800 కి. గ్రా.

ఇ. ఏయే వస్తువులు 1000 కిలో గ్రాముల కన్నా ఎక్కువ బరువును కలిగి ఉన్నాయి?

శనగ (పుట్నాల) పప్పు, పెసరపప్పు మరియు బియ్యం బస్తాల సంఖ్య 10 కన్నా ఎక్కువ.

కావున పై వస్తువుల యొక్క బరువు 1000 కిలో గ్రాముల కన్నా ఎక్కువగా ఉంటుంది.

ఈ. ఏ రెండు వస్తువుల బరువు కలిపితే 1500 కిలో గ్రాములకు సమానం అవుతుంది?

గోధుమ రవ్వ + శనగపప్పు = 500 కి. గ్రా+1000 కి.గ్రా = 1500 కి. గ్రా.

(మరి కొన్ని వస్తువుల పేర్లను రాయండి)

సూచన: పై రెండు కృత్యాలపై మరింత అవగాహన కోసం పేజి నెంబర్ 1, 2 మరియు 3లో ఇచ్చిన మరికొన్ని ప్రశ్నలకు సమాధానాలను మీరు రాయండి.